ఘనంగా భోగి వేడుకలు



రాయపర్తి: బండనపల్లిలో ఏర్పాటు చేసిన భోగిమంటల వద్ద చిన్నారులు



ఖానాపురం: బుధరావుపేటలో సంక్రాంతి వేడుకలో పాల్గొన్న స్థానికులు



దుగ్గొండి: నాచినపల్లిలో..



రాయపర్తి: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలవారుజామునే భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ఇంటింటా వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. వెంకటాపురం గ్రామంలో వేదశ్రీ ఇన్‌ఫ్రా సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. నాచినపల్లి గ్రామానికి చెందిన నూటెంకి భవ్య తమ ఇంటి ఆవరణలో ప్రధాన రహదారి పక్కన గోమాతకు మహిళ పూజలు చేస్తున్నట్లు వేసిన ముగ్గు సంక్రాంతి పర్వదినం ఆవశ్యకతకు అద్దం పట్టింది.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : భోగి పర్వదినం వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రజలు శనివారం ఉదయం భోగి మంటలను వేశారు. మహిళలు, యువతలు, చిన్నారులు ఇంటి ముందర రంగురంగుల ముగ్గులను వేసి మధ్యలో గొబ్బెమ్మలను పేర్చారు. పిల్లలు, విద్యార్థులు, యువకులు గాలి పటాలను ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ముగ్గుల పోటీలు

రాయపర్తి : మండలంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులను అందించినట్లు సర్పంచ్ చెడుపాక కుమారస్వామి తెలిపారు. విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతిని రూ.2,516లు, ద్వితీయ బహుమతిగా రూ.1,516లు, తృతీయ బహుమతిగా రూ.1,116లతో పాటు చీరెను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, నాగపురి సోమయ్యగౌడ్, భూక్యా జగన్‌నాయక్, సుతారి యాకయ్య, చెడుపాక ఎల్లయ్య, కడియం వెంకటయ్య, మల్లేష్‌గౌడ్, భూక్యా సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండల వ్యాప్తంగా భోగి వేడుకలను ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. భోగి సందర్భంగా హరిదాసులు గ్రామాల్లోకి రావడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. మండల కేంద్రంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో భోగి వేడుకలను చేపట్టారు.అలాగే బుధరావుపేట గ్రామంలో ప్రజలు భోగి వేడుకలను నిర్వహించారు. ఇళ్ల ఎదుట రంగు రంగుల ముగ్గులు వేసి పండుగ చేసుకున్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : భోగి పండగను పురస్కరించుకొని మండలంలోని బండనపల్లి, మొరిపిరాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన భోగిమంటల వద్ద భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గానికి చెందిన బాధితులకు రూ.12.90లక్షల ఎల్‌ఓసీలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, గుంటి కిషన్, ఆర్‌ఎస్‌ఎస్ డైరెక్టర్, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

‘పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగురవేస్తాం’



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గన్నారంలో నూతనంగా నిర్మించిన బీజేపీ జెండా గద్దె ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్‌పోటీలలో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ జెండా గద్దెలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు లెగరాం మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, గడ్డం నరేందర్, నూనె అనిల్, బూర్గు నవీన్, ఎనగందుల శ్రావణ్, మండల సురేష్, అబ్బరబోయిన ప్రవీణ్, రాపాక ప్రశాంత్, ప్రభాకర్, గణేష్, దినేష్, రజినీకాంత్, దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్, చింతా సృజన్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా గోదారంగనాథుల కల్యాణం

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం గోదా రంగనాథుల కల్యాణం అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో 30 రోజులుగా గోదాదేవి ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం గోదా రంగనాథుల కల్యాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ–భాస్కర్ దంపతులు పట్టువస్త్రాలు, మంగళసూత్రాలు పూజారులకు అందజేశారు. అర్చకులు వేదమంత్రాలతో మంగళ సూత్రధారణ, తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు.

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాసమేత రంగనాయకస్వామి కల్యాణ వేడుకను అర్చకులు వైభవంగా నిర్వహించారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాయకుల కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ క్రతువు చేపట్టారు. సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ కుమార్తె హరిప్రియ మొదటి నెల జీతాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు. అనంతరం మహిళా సేవా కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నిర్వాహకులు శ్రీనివాస్, రమేష్, సింగు సుధాకర్, పిచ్చిరెడ్డి, పసునూరి వెంకటేశ్వర్లు, నేలమాల నాగరాజు పాల్గొన్నారు.



ఖానాపురం: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చెన్నారావుపేటలో..



వర్ధన్నపేట: గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



వర్ధన్నపేట: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



చెన్నారావుపేట: పూజలు నిర్వహిస్తున్న ఏసీపీ సంపత్‌రావు దంపతులు



దుగ్గొండి: సీతారామచంద్రస్వామి ఆలయంలో..

క్రీడానైపుణ్యం పెంపొందించుకోవాలి



చెన్నారావుపేట: క్రీడలను ప్రారంభిస్తున్న దొంతి మాధవరెడ్డి



నెక్కొండ: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి



నల్లబెల్లి: క్రీడాకారులతో శ్రీనివాస్ గుప్త



దుగ్గొండి: బహుమతులు అందిస్తున్న రాంరెడ్డి

నెక్కొండ : క్రీడాకారులు క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పనికర గ్రామంలో శనివారం బండారి నితీశ్‌కుమార్ జ్ఞాపకార్థం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో రేవూరి పాల్గొని క్రీడలను ప్రారంభించి, మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని, గెలుపు ఓటములను సమాన దృష్టిలో చూడాలని ఆయన సూచించారు. యువతి, యువకులు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు బండారి ధనుంజయ్య, వెంకట్‌రెడ్డిలను ఆయన సన్మానించి, క్రికెట్ కిట్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగారపు సురేష్, సొంటిరెడ్డి వేనుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌కుమార్, నాయకులు అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, రాపాక సందీప్, రజినీకాంత్, రాజు, కక్కెర్ల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడోత్సవాలు

నల్లబెల్లి : నల్లబెల్లి యువజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. మేడపల్లి, రుద్రగూడెం జట్లు హోరాహోరిగా తలపడగా మేడపల్లి జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, రుద్రగూడెం జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్త పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నానబోయిన రాజారాం, యువజ్యోతి యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దామ సాంబయ్య, పీడీ ప్రవీణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగిసిన జోనల్‌స్థాయి పోటీలు

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండలాల జోనల్ స్థాయి క్రీడలు శనివారం రాత్రి ముగిశాయి. కబడ్డీలో ప్రథమ బహుమతి నాచినపల్లి, ద్వితీయ బహుమతి వెంకటాపురం, తృతీయ బహుమతి దుగ్గొండి, నాలుగో బహుమతి రుద్రగూడెం క్రీడాకారులు గెలుచుకున్నారు. వాలీబాల్ ప్రథమ బహుమతి బుచ్చిరెడ్డిపల్లి, ద్వితీయ బహుమతి గోవిందాపూర్, షటిల్ ప్రథమ, ద్వితీయ బహుమతులు నర్సంపేట జట్లు గెలుచుకున్నాయి. కబడ్డీ విజేతలకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాంరెడ్డి నగదు బహుమతి అందించారు. వాలీబాల్ విజేతలకు బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, షటిల్ విజేతలకు పెండ్యాల రాజు బహుమతులు అందించారు.కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు పుచ్చకాయల చంద్రారెడ్డి, సర్పంచ్ పెండ్యాల మమత, ఎంపీటీసీ మమత, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, ఈసంపల్లి బాబు, బోళ్ల సాంబయ్య, కృష్ణారెడ్డి, పుచ్చకాయల భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్, పీఈటీలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ..

చెన్నారావుపేట : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ధర్మతండా గ్రామంలో ధర్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి యూత్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఈ క్రికెట్ టోర్నిని నిర్వహిస్తున్న ధర్మ యూత్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు రామోజీ, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేనారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు, ధర్మ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులు విద్యుత్ కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

దామెర : రైతులు వ్యవసాయ బావుల వద్ద మోటర్లకు విద్యుత్ కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏఈ గుర్రం రమేష్ సూచించారు. మండల కేంద్రంతో పాటు కోగిల్వాయిలో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో విద్యుత్ వినియోగం అధికంగా ఉన్నందున మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవడం వలన ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడకుండా ఉండి, కాలిపోకుండా ఉంటాయన్నారు. మోటర్లు సైతం ఎక్కువగా వేడి కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తోడుతాయని తెలిపారు. కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరు 5హెచ్‌పీ మోటర్‌కు 2కేవీఆర్, 7.5 హెచ్‌పీ మోటర్‌కు 3కేవీఆర్ కెపాసిట్లు అమర్చుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో దళిత బంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ హింగె నాగేశ్వర్ రావు, లైన్ ఇన్స్పెక్టర్లు రవీందర్, వేణుగోపాల్, లైన్‌మన్లు మనోహర్, కృష్ణ, రైతులు హింగె మధుసూధన్, ఆనందరావు, రవీందర్, చల్లా రవి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



సాయం అందజేస్తున్న బాధ్యులు

సంగెం : మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సుతారి నవీన్‌కుమార్ ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి మున్నూరుకాపు సంఘం సభ్యులు ఆర్థికసాయం అందించి భరోసాగా కల్పించారు. మృతుడి అమ్మమ్మ పోశాల కమలమ్మకు రూ.5వేల నగదును శనివారం సంఘం తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొప్పుల రామేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి కోల రవీందర్‌రాజు, నాయకులు కుందారపు రవికుమార్, నర్సింహరావు, నాగేశ్వర్‌రావు, మాడిశెట్టి శ్రీనివాస్ రావు, కొప్పుల సుధాకర్‌రావు, కోల వెంకటేశ్వర్‌రావు, కుందారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

శివప్రసాద్‌రెడ్డికి ఘన సన్మానం

మామునూరు : ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డిని శనివారం రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రంగరాజు ప్రకాశ్, ఇనుగాల జోగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎస్‌ఎస్పీ పరిపాలన భవనంలో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డిని వారు కలిసి జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో రిటైర్డ్ అధికారులు కత్తి సమ్మయ్య, సర్వర్, ఎండి నూరుద్దీన్, కుమారస్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

గ్రామకమిటీల ఏర్పాటు

గీసుకొండ : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ గ్రామకమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎలుకుర్తిలో అధ్యక్షుడిగా నల్ల సురేష్, ప్రధాన కార్యదర్శులుగా దేవులపెల్లి అశోక్, తిప్పారపు రాజు, విశ్వనాథపురంలో అధ్యక్షుడిగా బద్దు నాయక్, కార్యదర్శులుగా కొర్ర నర్సింహ, శ్రీనివాస్, నందనాయక్‌తండాలో అధ్యక్షుడిగా బాదావత్ ఈరు, కార్యదర్శిగా బాదావత్ రెడిన్, చంద్రయ్యపల్లిలో అధ్యక్షుడిగా నాగారం రవి, కార్యదర్శులుగా బండి రవి, మైదంశెట్టి దామోదర్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, ఒగ్గే సాంబయ్య, ఎంపీటీసీల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి భిక్షపతి, కూసం రమేశ్, తిప్పని కరుణాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరావు స్వామి, యూత్ మండల అధ్యక్షుడు రుద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

‘పేదలకు భూములు దక్కేవరకు పోరాటం’



గీసుకొండ : ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని, భూములు వారికి దక్కేవరకు తమ పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్‌భాష మియా అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ నగరం గొర్రెకుంట రెవెన్యూ గ్రామం శివారులోని 573 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకోగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. రియల్టర్‌లు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వెంచర్లుగా మారుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బుస్స రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మన్, గుండె బద్రి, మష్క సుదీర్, అశోక్, దేవరాజు పాల్గొన్నారు.

పరామర్శ



నెక్కొండ : మండలంలోని రెడ్లవాడ గ్రామంలో జలగం సుగుణమ్మ, వెంకటాపురంలో మాచర్ల పద్మ, సొంటిరెడ్డి నర్సయ్య, నెక్కొండలో బండి దూడయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రేవూరి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో బాధిత కుటుంబీకులు జలగం చలపతిరావు, జలగం రంజిత్‌రావు, మాచర్ల శేషగిరి, మాచర్ల రాజేందర్, రఘు, బండి ఐలయ్య, బండి వెంకన్న, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌కుమార్, నాయకులు కాసుల రత్నయ్య, శ్రీనివాసచారి, రవి, సురేష్ పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకోవాలి



ఖానాపురం : సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలని ముదిరాజ్ విద్యార్థి వేదిక జిల్లా అధ్యక్షుడు మొలకల మురారి అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామంలో ముదిరాజ్ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో భోగి పండుగ పురస్కరించుకోని ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంప్రదాయాలకు తెలంగాణ ప్రాంతం నిలయమన్నారు. మహిళలు ఇష్టంగా జరుపుకునే పండుగల్లో ఇదొకటని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులతో పాటు నగదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాట్ల నాగరాజు, గణేష్, అనిల్, హర్ష, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

శాయంపేట : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 26న ప్రారంభమయ్యే హాత్‌సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం పార్టీ మండల కార్యాలయంలో హాత్‌సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26నుంచి ప్రతి ఇంటికి, ప్రతి గడపకు రాహుల్‌గాంధీ ఇచ్చిన సందేశాన్ని తీసుకెళ్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా అరేపల్లి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకులు కుసుంబ రాజు గండ్ర సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చింతల భాస్కర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, రవి, రాజు, కట్టయ్య, రాజేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.